క్లుప్తంగా

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



ఓటు వేయడంపై అవగాహన కల్పిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యశాస్త్రి

గంగవరం : ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.సుబ్రహ్మణ్యశాస్త్రి అన్నారు. ఓటు హక్కు వినియోగంపై లక్కొండ సచివాలయంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈవీఎంలలో ఓటు ఎలా వేయాలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వీరభద్రరావు, పంచాయతీ కార్యదర్శి డి.వి.రమణ, వీఆర్వోలు రామలక్ష్మి, రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా నాటు తుపాకుల అప్పగింత



గిరిజనులు అప్పగించిన నాటు తుపాకులతో సీఐ రమేష్, ఎస్‌ఐ రవీంద్ర

ముంచంగిపుట్టు: మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ కోడాపుట్టు గ్రామానికి చెందిన ఇద్దరు గిరిజనులు తమ వద్ద ఉన్న రెండు నాటు తుపాకులను జి.మాడుగుల సీఐ ఎస్.రమేష్ సమక్షంలో ముంచంగిపుట్టు పోలీసు స్టేషన్‌లో మంగళవారం స్వచ్ఛందంగా అప్పగించారు. దీంతో వారిని సీఐ రమేష్ అభినందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరి దగ్గర నాటు తుపాకులు ఉన్నా పోలీసు స్టేషన్‌లో అప్పగించాలని, గడువు లోపల అప్పగించని వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ రవీంద్ర పాల్గొన్నారు.

ఏవోబీ సరిహద్దులో ఘనంగా హోలీ వేడుకలు



జోలాపుట్టులో హోలీ వేడుకల్లో యువత

ముంచంగిపుట్టు: ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ప్రాంతాలైన జోలాపుట్టు, డుడుమ, ఒనకఢిల్లీ, మాచ్‌ఖండ్ గ్రామాల్లో మంగళవారం ఘనంగా హోలీ వేడుకలు జరిగాయి. యువకులు రంగులు జల్లుకుని, డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంతో పాటు, జోలాపుట్టు, డుడుమ జలాశయాల ఉద్యోగులు, సిబ్బంది హోలీ పండగను ఉత్సాహంగా జరుపుకొన్నారు. ఒడిశా రాష్ట్రంలో అంతా మంగళవారం హోలీ పండగను నిర్వహించడంతో సరిహద్దు గ్రామాల్లో సందడి కనిపించింది.

యోగాతో ఒత్తిడి దూరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఉపాధ్యాయులు

కొయ్యూరు: యోగా ద్వారా ఒత్తిడిని దూరం చేసి, ఆరోగ్యంగా ఉండవచ్చని ఆర్ట్ ఆఫ్ లివింగ్‌కు చెందిన యోగా టీచర్ టి.అరుణకుమారి తెలిపారు. పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మంగళవారం కొయ్యూరు ఆశ్రమ బాలుర పాఠశాలలో కేరీర్ గైడెన్స్‌పై ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ యోగా ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఉపాధ్యాయుడు జేవీ గిరిబాబు మాట్లాడుతూ ఎంచుకున్న రంగంలో రాణించాలంటే ఇష్టపడి పనిచేయాలన్నారు. కష్టాన్ని కూడా ఇష్టంగా మార్చుకుంటేనే విజయం సాధ్యమవుతుందని చెప్పారు. 2018లో పాడుతా తియ్యగా విన్నర్ డి. ధీరజ్ విద్యార్థులతో వందేమాతర గీతం పాడించారు. ఈ సందర్భంగా అతనిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సభ్యులు పాటి గణేష్ రాజు,రోషన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఊరు మారింది

గొందిపాడు.. అభివృద్ధి స్పీడు



రక్షిత మంచినీటి సరఫరా పథకం



నిర్మాణంలో ఉన్న వెల్‌నెస్ సెంటర్ భవనం



గొందిపాడులో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం

జి.మాడుగుల: కొండమీద ఉన్న ఓ చిన్న ఊరు గొందిపాడు. ఈ గ్రామంలో 32 ఇళ్లు ఉన్నాయి. 200 మంది జనాభా నివసిస్తున్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఈ గ్రామాన్ని పట్టించుకునే వారే కరవయ్యారు. గుక్కెడు తాగునీటి కోసం కిలోమీటర్ల కొద్దీ కాలినడన వెళ్లి గెడ్డల నుంచి కలుషిత జలాలను తెచ్చుకోవలసి వచ్చేది. ధ్రువీకరణ పత్రాల కోసం మండల కేంద్రానికి పరుగులు తీయవలసి వచ్చేది. వారం రోజులు తిరిగితే గాని సరిఫికెట్ లభించేది కాదు. రోడ్లు అస్తవ్యస్తంగా ఉండేవి. ఇప్పుడు ఊరు మారింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గ్రామం శరవేగంగా అభివృద్ధి చెందింది. అన్ని సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. రూ.1.03 కోట్లతో గ్రామాన్ని అభివృద్ధి చేశారు. గొందిపాడులో సచివాలయాన్ని ఏర్పాటుచేయడంతో 14 గ్రామాల ప్రజలకు సేవలు అందుబాటులోకి వచ్చాయి. ధ్రువీకరణ పత్రాల కోసం విద్యార్థులు, వృద్ధులు, వితంతువులు మండల కేంద్రానికి వెళ్లే బాధ తప్పింది. రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ నిర్మించడంతో ఆయా గ్రామాల ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు లభిస్తున్నాయి. గత ఐదేళ్లలో మండలంలోని సొలభం సచివాలయం–2 పరిధిలోని గల గొందిపాడు అన్ని విధాలుగా అభివృద్ధి చెందింది. గ్రామస్తుల కష్టాలు మటుమాయమయ్యాయి.

అభివృద్ధి పనులు	వెచ్చించిన నిధులు
గ్రామ సచివాలయం	రూ.40లక్షలు
రైతు భరోసా కేంద్రం	రూ.21.80 లక్షలు
వెల్‌నెస్ సెంటర్ భవనం	రూ.17.50 లక్షలు
సీసీ రోడ్డు నిర్మాణం	రూ.12లక్షలు
మట్టి రోడ్డు నిర్మాణం	రూ.9.50లక్షలు
రెండు బోర్లు	రూ.2లక్షలు
గ్రావిటీ మంచినీటి పథకం	రూ.5లక్షలు

- గ్రామంలో రూ.79.30 లక్షతో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ నిర్మించారు.
- బీటీ రోడ్డు నుంచి గ్రామం వరకు సీసీ రోడ్డు నిర్మాణం
- గొందిపాడు–చీడిపాలెం మధ్య మట్టిరోడ్డు నిర్మించడంతో ×దారిద్య్రం తీరింది.
- తాగునీటి కోసం రూ.2లక్షలతో బోర్లు, మరో రూ.2లక్షలతో సోలార్ నీటి పథకం, రూ.5లక్షలతో గ్రావిటీ నీటి పథకం నిర్మించారు. కుళాయిలు ఏర్పాటుచేయడంతో గ్రామస్తులకు తాగునీటి కష్టాలు తప్పాయి.



బీటీ రోడ్డు నుంచి గొందిపాడుకు నిర్మించిన సీసీ రోడ్డు

బాధలు తప్పాయి



టీడీపీ ప్రభుత్వ హయాంలో సర్టిఫికెట్ల కోసం రోజులు, వారాల తరబడి మండల కేంద్రంలోని కార్యాలయం చుట్టూ తిరిగి ఇబ్బందులు పడేవాళ్లం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గ్రామ సచివాలయాన్ని ఏర్పాటు చేయడం వల్ల సకాలంలో ధ్రువీకరణ పత్రాలు అందుతున్నాయి. రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేయడంతో రైతులకు సకాలంలో విత్తనాలు అందుతున్నాయి. రైతుల సమస్యలు తీరాయి. – భాస్కరరావు, రైతు, గొందిపాడు

తాగునీటి సమస్య తీరంది



గత ప్రభుత్వంలో తాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడేవారం. కాలినడక వెళ్లి గెడ్డలను ఆశ్రయించి కలుషితమైన నీటితో మంచినీటి అవసరాలు తీర్చుకునేవారం. దీంతో తరచూ అనారోగ్యానికి గురయ్యేవారం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామంలో తాగునీటి పథకాలు ఏర్పాటు చేయడంతో తాగునీటి సమస్య తీరంది. – వెంకటేశ్వర్లు, గొందిపాడు

పేదలందరికీ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీది

ఎమ్మెల్సీ అనంతబాబు



డి.ఎస్. పాలెంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అనంతబాబు

దేవీపట్నం: అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్(అనంతబాబు) తెలిపారు. మంగళవారం దేవీపట్నం మండలం డి.ఎస్. పాలెం, వి.రామన్నపాలెం సచివాలయల పరిధిలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని, సంక్షేమ పథకాలు అమలయ్యాయని చెప్పారు. అవినీతికి తావు లేకుండా ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందించే విధంగా గ్రామసచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. డి.ఎస్. పాలెం సచివాలయ పరిధిలో ఐదు సంవత్సరాలలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా సుమారు రూ. 2వేల మందికి రూ. 9.5 కోట్లు అందించామన్నారు. వివిధ అభివృద్ధి పనులకు గాను రూ.11.70 కోట్లు ఖర్చు చేసినట్టు చెప్పారు. రూ.13 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. దేవీపట్నం మండలంలో రూ.135 కోట్లను వివిధ పథకాల ద్వారా అందించినట్టు చెప్పారు. రానున్న కాలంలో మరింతగా అభివృద్ధి పనులు చేపడుతామని, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి, ఎంపీ అభ్యర్థి తనూజారాణిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ కుంజం మురళి, జెడ్పీటీసీ శిరసం సత్యవేణి, నాయకులుబబాబ్జి, పెద్దబ్బాయి దొర, కట్టా సత్యనారాయణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటన

వీఆర్‌పురం : మండలంలోని కుందులూరు,ములకనపల్లి,రామవరం పంచాయతీల్లో బుధవారం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు మంగళవారం తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

28న ఎమ్మెల్సీ అనంతబాబు పర్యటన

గంగవరం : మండలంలో మోహనాపురం, పంద్రపోలు, మర్రిపాలెం, ఎండపల్లి, పంచాయతీల్లో ఈ నెల 28న ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ (బాబు) పర్యటించి, ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని వైఎస్సార్ సీపీ నాయకుడు తోట రాజేశ్వర రావు, మండల ఇన్‌ఛార్జ్ రఘునాథ్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు హాజరు కావాలని కోరారు.

జగనన్ననే మళ్లీ సీఎంగా గెలిపించాలి



మామిడివలసలో నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

డుంబ్రిగుడ(అరకులోయటౌన్): సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డినే మళ్లీ సీఎంగా గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యురాలు చటారి జానకమ్మ, ఎంపీపీ బాక ఈశ్వరి, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు కోరారు. మండలంలోని కొర్రా పంచాయతీ బుర్రపాలెం,మామిడివలస, కొర్రా గ్రామాల్లో మంగళవారం మేము సిద్ధం–మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకు పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులు గుమ్మ తనూజరాణి, రేగం మత్స్యలింగంలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పంచాడి లలిత, సర్పంచ్ లకే అర్జున్, ఎంపీటీసీ విజయ్, మండల మహిళ అధ్యక్షురాలు బంగ్రు శాంతి, నాయకులు కూడ పాపారావు, ఎట్టి జగ్గునాయుడు, గణపతి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



గంగన్న కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

ముంచంగిపుట్టు: మండలంలోని వనుగుమ్మ పంచాయతీ దొమినిపుట్టు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త, గృహసారథి కొర్రా గంగన్న(53) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మంగళవారం దొమినిపుట్టు గ్రామానికి మండల వైఎస్సార్‌సీపీ నేతలు వెళ్లి గంగన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. గంగన్న భార్య చంపకు ధైర్యం చెప్పి, ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పాంగి పద్మరావు, వైస్ ఎంపీపీ భాగ్యవతి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కమల,నేతలు రాంప్రసాద్, పులిరాజు, జగన్నాథంపడాల్, ప్రసాద్ పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



చెట్టును ఢీ కొని నిలిచిపోయిన కారు

మారేడుమిల్లి : విహారయాత్రకు కారులో వచ్చిన ఇద్దరికి త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. రాజమహేంద్రవరం నుంచి ఇద్దరు కుటుంబ సభ్యులు కారులో మారేడుమిల్లికి విహారయాత్రకు వచ్చారు. మారేడుమిల్లి–చింతూరు రహదారిలో కాఫీ తోటల సమీపంలో కారులో వెళ్తుండగా వెనుక నుంచి మరొక కారు వేగంగా వచ్చి ఢీ కొంది. దీంతో ముందు వెళుతున్న కారు అదుపుతప్పి రహదారికి పక్కనే ఉన్న తుప్పల్లోకి దూసుకుపోయి చెట్టును ఢీకొని నిలిచిపోయింది. చెట్టు లేకపోతే కారు లోయలో పడి పెను ప్రమాదమే జరిగేది. కారులో ఉన్న ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. పూర్తి వివరాలు తెలియరాలేదు.

సారా, మద్యం స్వాధీనం

గొలుగొండ: జోగుంపేటలో సారా తరలిస్తున్న నమ్మాది శ్రీనువాస్‌ను అరెస్టు చేసి కోర్టుకు తరలించామని ఎస్‌ఐ కృష్ణారావు తెలిపారు. అతడి నుంచి ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎర్రవరం గ్రామానికి చెందిన వెంకటరమణ 11 లిక్కర్ బాటిళ్లు తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేశామన్నారు. ఇప్పటి వరకు గొలుగొండ పీఎస్‌లో 20 రోజుల్లో 26 కేసులు, కృష్ణదేవిపేట పీఎస్‌లో 21 కేసులు, గొలుగొండ ఎస్ఈబీ ఎస్‌ఐ రహీమ్ ఆధ్వర్యంలో 28 కేసులు నమోదు చేశారు.


కొత్త ఎల్లవరంలో పల్లె నిద్ర

గొలుగొండ: ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని నర్సీపట్నం రూరల్ సీఐ బి.హరి, గొలుగొండ ఎస్‌ఐ బి.కృష్ణారావు తెలిపారు. సోమవారం రాత్రి కొత్త ఎల్లవరంలో ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా చూడాలని తెలిపారు. ఎటువంటి తగాదాలకు పాల్పడొద్దన్నారు.రాత్రికిఅక్కడే పల్లెనిద్ర చేశారు.



పల్లె నిద్ర చేస్తున్న సీఐ హరి, ఎస్‌ఐ కృష్ణారావు

ప్రశాంత ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



చెక్‌పోస్టు వద్ద సిబ్బందికి సూచనలు చేస్తున్న నర్సీపట్నం ఆర్డీవో జయరాం

నాతవరం: ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వీ జయరాం అన్నారు. జిల్లా సరిహద్దులో గన్నవరం మెట్ట వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్టు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంకితభావంతో పని చేయాలన్నారు. అనుమతులు లేకుండా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన కేసులు నమోదు చేస్తామన్నారు. నాలుగు మండలాల్లో సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలను గుర్తించామన్నారు. మద్యం, డబ్బులు పంపిణీపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. అందుకోసం ప్రత్యేకంగా తనిఖీ బృందాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్, ఆర్ఐ హరి, గన్నవరం వీఆర్వో భూపతిరాజుగణేష్, చెక్‌పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

పేద బతుకులు మారాలంటే మళ్లీ జగనన్నే రావాలి



బంగారుమెట్టలో గిరిజనులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, నాయకులు

హుకుంపేట: పేదలబతుకులు మారాలంటే మళ్లీ సీఎంగా జగనన్ననే గెలిపించుకోవాలని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మంగళవారం మండలంలోని ఒల్డా, ఉప్ప, బంగారుమెట్ట గ్రామాల్లో ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం,ఎంపీ అభ్యర్థి తనుజారాణిలను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, మండల ఉపాధ్యక్షుడు ఉపాధ్యాక్షుడు కంబిడి చిన్నబ్బి,జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ కొండలరావు, సర్పంచ్‌లు బేసు, లక్ష్మయ్య, ఈశ్వరి, సత్యవతి, నాయకులు దర్మయ్యదొర, మహేష్,జన్ని సింహాచలం, వెంకట్, రాజారావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే గిరిజన గ్రామాల అభివృద్ధి



మొక్కపుట్టులో మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



అడుగులపుట్టులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న మండల అధ్యక్షుడు ఆనందరావు

ముంచంగిపుట్టు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే గిరిజన గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్ అన్నారు. మండలంలో గల కరిముఖీపుట్టు పంచాయతీ తాంగుల, గేదెలబంధ, మొక్క పుట్టు గ్రామాల్లో మంగళవారం మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యలింగంలను అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించి ప్రజలకు జగనన్న సంక్షేమ పాలనను అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ భాగ్యవతి, సర్పంచులు పూలమోతి, రమేష్, బాబూరావు, భాగ్యవతి, ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి, కమల, గణపతి, వైఎస్సార్ సీపీ మండల నేతలు అర్జున్, రాంప్రసాద్, సుందర రావు, సాధురాం, తిరుపతి, దాసు, పులిరాజు, సన్యాసిరావు, జగన్నాథం పడాల్, బాబురావు, పిత్‌బాషలు పాల్గొన్నారు.

పెదబయలు: వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంతి అయిన తరువాత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాయని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వంతాల ఆనందరావు అన్నారు. మండలంలోని అడుగులపుట్టు పంచాయతీ అల్లంపుట్టు,జంగంపుట్టు, లకేయిపుట్టు, లక్ష్మీపేట పంచాయతీ కిలుములు, బల్లపురాయి, లుంగతంగి, లక్ష్మీపేట, కిముడుపల్లి పంచాయతీ గడుగుపల్లి,గాదేపల్లి, బల్లపురాయి,కిలుములు గ్రామాల్లో మంగళవా రం ఆయన పర్యటించి, ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అరకు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, మాజీ జెడ్పీటీసీ కొంటా సూర్యనారాయణ, సర్పంచ్ గుల్లేలు కృష్ణారావు, మండల నాయకులు కొర్రా తమ్మన్న, రూడ లక్ష్మణరావు, జి.ధనలక్ష్మి, మాజీ సర్పంచ్ అనిత పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ నాయకుల సమావేశం

చింతపల్లిరూరల్: మండల కేంద్రం చింతపల్లిలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీపీ అనూషదేవి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి, పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు, అరకు పార్లమెంట్ అభ్యర్థి గుమ్మ తనూజరాణి, పరిశీలకులు కాకర్లపూడి శ్రీకాంత్, పీలా వెంకటలక్ష్మి హాజరుకానున్నట్టు ఆమె తెలిపారు. కార్యకర్తలు,నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

శిలాఫలకం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



ధ్వంసమైన శిలాఫలకాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ కొరాబు అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య

చింతపల్లిరూరల్: మండలంలోని గొందిపాకల పంచాయతీ చిక్కుడు బట్టి గ్రామంలో రోడ్డు ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కొరాబు అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య కోరారు. గుర్తు తెలియని వ్యక్తులు శిలాఫలం ధ్వసం చేశారన్న విషయం తెలుసుకుని వారు మంగళవారం సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీ నాయకులే ఈ దుశ్చర్యకు పాల్పడి ఉంటారని చెప్పారు. ఇలా చేయడం వల్ల గ్రామాల్లో శాంతి భద్రతలకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో గొందిపాకల ఎంపీడీటీ తాంబేలు మోహన్‌రావు, సచివాలయ కన్వీనర్ బెన్నస్వామి పాల్గొన్నారు.

పది పరీక్షకు 111 మంది గైర్హాజరు



జడ్డంగిలో పది పరీక్షకేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి



గూడెంకొత్తవీధి పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీడీ కొండలరావు

రాజవొమ్మంగి: జిల్లాలో రంపచోడవరం, చింతూరు డివిజన్లలో మంగళవారం జరిగిన బయోలాజికల్ సైన్స్ పరీక్షకు 111 మంది గైర్హాజరైనట్టు ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు తెలిపారు. ఆయన మంగళవారం మండలంలోని పది పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 3,967 మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను 3,920 మంది, 161 మంది ప్రైవేట్ విద్యార్థులకు గాను 97 మంది పరీక్ష రాసినట్టు చెప్పారు. రాజవొమ్మంగి మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో మంగళవారం జరిగిన పదో తరగతి బయోలాజికల్ సైన్స్ పరీక్షకు 12 మంది గైర్హాజరు అయినట్టు ఎంఈవో సూరయ్యరెడ్డి తెలిపారు. 458 మందికి గాను 446 మంది హాజరయ్యారని, ముగ్గురు రెగ్యులర్, 9 మంది ప్రైవేటు విద్యార్థులు గైర్హాజరయ్యారని చెప్పారు.

గూడెంకొత్తవీధి: స్థానిక పదోతరగతి పరీక్ష కేంద్రాలను గిరిజన సంక్షేమ శాఖ డీడీ కొండలరావు మంగళవారం తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద వసతులను పరిశీలించారు.అనంతరం కేజీబీవీ, ఆర్వీనగర్ వసతిగృహాలను తనిఖీ చేశారు.